**పత్రికా ప్రకటన**

సమాచార విభాగము, కేంద్రీయ కార్యాలయము
ఎస్. బి. ఎస్ మార్గ్, ముంబయి-400001
ఫోన్: 91 22 2266 0502
ఫ్యాక్స్: 91 22 2266 0358

**భారతీయ రిజర్వ్ బ్యాంక్**
వెబ్ సైట్ : www.rbi.org.in
ఇ-మైల్ : helpdoc@rbi.org.in

---

జూన్ 07, 2016

**భారతీయ రిజర్వ్ బ్యాంక్‌చే శ్రీకాళహస్తి కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ లిమిటెడ్, శ్రీ కాళహస్తి, ఆంధ్రప్రదేశ్, పై జరిమానా విధింపు**

బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 (కో-ఆపరేటివ్ సొసైటీలకు వర్తించే మేరకు), సెక్షన్ 47A (1) (b) (సెక్షన్ 46 (4) తోకలిపి), ద్వారా తమకు దఖలుపరచబడిన అధికారాలతో, రిజర్వ్ బ్యాంక్, శ్రీ కాళహస్తి టౌన్ బ్యాంక్ లిమిటెడ్, శ్రీ కాళహస్తి, ఆంధ్ర ప్రదేశ్ పై, బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, సెక్షన్ 20 మరియు 20 A ఉల్లంఘించినందుకు, మరియు బ్యాంక్ డైరెక్టర్లు/వారి బంధువులకు రుణాల జారీ విషయంలో రిజర్వ్ బ్యాంక్ యొక్క ఆదేశాలు/ మార్గదర్శకాలు ఉల్లంఘించినందుకు, ₹ 1. 00 లక్ష (కేవలం రూపాయిలు ఒక లక్ష) నగదు జరిమానా విధించింది.

రిజర్వ్ బ్యాంక్ జారీ చేసిన షోకాజ్ నోటీస్‌కు బ్యాంక్ లిఖితపూర్వక జవాబు ఇచ్చింది. ఈ సంఘటనలో వాస్తవాలు, బ్యాంక్ ఇచ్చిన జవాబు పరిశీలించిన పిమ్మట, ఉల్లంఘనలు నిరూపితమైనట్లు, అవి జరిమానా విధించ దగ్గవేనని, రిజర్వ్ బ్యాంక్ నిర్ధారణకు వచ్చింది.

సంగీతా దాస్
డైరెక్టర్

పత్రికా ప్రకటన : 2015-2016/2841